క్లుప్తంగా

నర్సరీ పనుల పరిశీలన



ఉపాధి హామీ రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ సురేష్

మోటకొండూర్: మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పనులను డీఆర్‌డీఓ సురేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కార్మికులతో మాట్లాడారు. అనంతరం పనుల వివరాల రికార్డులను పరిశీలించారు. పనికి సంబంధించిన పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ కిషన్, ఏపీఓ అరుణ, ఈసీ గోవర్ధన్, కార్యదర్శి సాయికుమార్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

కూలి గిట్టుబాటయ్యేలా చర్యలు తీసుకోవాలి

రామన్నపేట: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న వారికి కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ యాకుబ్ నాయక్ అన్నారు. శనివారం రామన్నపేట ఇంద్రపాలనగరంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. పన్నులు వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీఓ అంజిరెడ్డి, ఏపీఓ పి.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రసూల్, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల ఉన్నారు.

'గృహజ్యోతి' సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అధికారి మచ్చేందర్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్లులను శనివారం వలిగొండ మండల కేంద్రంలో లబ్ధిదారులకు అందజేశారు. గృహజ్యోతి పథకంలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందిస్తుందని తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు: మండలంలోని ముశిపట్ల గ్రామంలో ఈ నెల 8వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆలయ కమిటీ సభ్యులు శనివారం మున్సిపల్ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని సర్వేపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాధిక, ఉపాధ్యాయులు అలివేలు మంగ, అంగన్‌వాడీ టీచర్ అండాలు, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ స్వామి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సీఐగా సీతారాం



చౌటుప్పల్: చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా సీతారాం నియామకమయ్యారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో సివిల్ సీఐగా ఉన్న ఆయన ట్రాఫిక్ సీఐగా ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహించిన సైదులు హైదరాబాద్‌లోని వారాసిగూడ సివిల్ సీఐగా వెళ్లారు.

హుండీ లెక్కింపు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండ శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవస్థానం హుండీని శనివారం లెక్కించారు. ఈసందర్భంగా రూ.42,366 ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి చిట్టెడి వెంకట్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా దేవాలయ బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాలయ శాఖ భువనగిరి డివిజన్ పరిశీకురాలు సుమతి, అర్చకులు శరత్‌చంద్రశర్మ, రాజు, పరశురాములు, భారతమ్మ, జగన్, మారయ్య, యాదగిరి, నర్సింహ, మహేష్ తదితరులున్నారు.



హుండీ లెక్కిస్తున్న భక్తులు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు



ముస్తాబైన ఆలయం



స్వామివారి విగ్రహం

- రేపటి నుంచి శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో ఉన్న శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. సోమవారం గణపతి పూజ, అంకురార్పణ, అఖండ దీపారాధన, స్వామి వారికి అభిషేకం, స్వామి వారి ఊరేగింపు, ఎదుర్కోళ్లు, రాత్రి స్వామి కల్యాణమహోత్సవం, 5న సుప్రభాత సేవ, రాత్రి అగ్ని గుండాలు, 6 తేదీన తెల్లవారుజామున స్వామి వారి అగ్నిగుండంలోకి ప్రవేశం, విమాన రథోత్సవ ఊరేగింపు నిర్వహించనున్నారు. చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

లక్ష మందికిపైగా భక్తుల రాక

బ్రహ్మోత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన భక్తులతో పాటు ఇతర రాష్ట్రాలైన ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, చత్తీస్‌గఢ్, తదితర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో గిరిజన భక్తులు బ్రహ్మోత్సవాలకు తరలిరానున్నారు. ప్రతి యేటా ఉత్సవాలకు సుమారు లక్ష మంది భక్తులకు పైగా వచ్చి స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకుంటారు.

భక్తులకు సౌకర్యాల కల్పన

దేవదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఈ ఆలయ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆలయ పరిసర ప్రాంతంలో తొక్కిసలాట జరగకుండా బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు అందుబాటులో చలి వేంద్రాలు, వైద్య శిబిరాలు, సమాచార కేంద్రం, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

ఆలయ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం. ఆలయం పునర్నిర్మాణం పూర్తి కావడంతో ఎలాంటి ఇబ్బందులు లేవు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేలా కృషి చేస్తున్నాం.

– నరేందర్‌రెడ్డి, ఆలయ ఈఓ, పడమటిసోమారం

దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న దేవాదాయశాఖ అధికారి సుమతి

చౌటుప్పల్: మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం శనివారం ఆలయంలో నిర్వహించారు. నూతన చైర్మన్‌గా కొలను మధుసూదన్, ధర్మకర్తలుగా సుర్కంటి మోహన్‌రెడ్డి, పొట్టబత్తిని హరికృష్ణ, జెల్ల లలిత, ఎర్రగుంట సర్వయ్య, వర్కాల సత్యనారాయణలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజన్ పరిశీలకురాలు సుమతి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, చేనేత సంఘం అధ్యక్షుడు గడ్డం జయశంకర్, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, వర్కాల సూర్యనారాయణ, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

భువనగిరి క్రైం: మండలంలోని అనాజిపురం గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది డాక్టర్ బొల్లెపల్లి కుమార్ తండ్రి బొల్లెపల్లి వెంకయ్య ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం రిటైర్డ్ జడ్జి, తెలంగాణ జడ్జిల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మ నారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఈటల సమ్మయ్య పరామర్శించారు.

వచ్చే ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలి

చౌటుప్పల్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం చౌటుప్పల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన తంగడపల్లి గ్రామంలోని 04, 05, 06, 15వ వార్డుల పరిధిలోని కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ పబ్బు రాజు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, చింతల వెంకట్‌రెడ్డి, అంతటి బాలరాజు, పోలోజు అనిల్‌కుమార్, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్, అచ్చయ్య, బుచ్చయ్య, యాదయ్య, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: భూదాన్‌పోచంపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో హెచ్‌ఎండీఏ డీఈఈ రాజ్‌మోహన్, ఏఈ వెంకన్న, సర్వేయర్ సర్వయ్య, ఇరిగేషన్ డీఈ అభిషేక్, ఏడబ్ల్యూఈ సుమాంజలి, పబ్లిక్‌హెల్త్ డీఈ మనోహరి, తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డితో కలిసి పోచంపల్లి చెరువును సందర్శించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోచంపల్లికి మినీట్యాంక్ బండ్‌ను కావాలని ఇటీవల హెచ్‌ఎండీఏ కమిషనర్‌ను కలిసి కోరినట్లు తెలిపారు. అందులో భాగంగా సర్వే నిమిత్తం హెచ్‌ఎండీఏ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డీఈఓను ఆదేశించామన్నారు. పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కాంట్రాక్ట్ పద్ధతిలో రెండో మెడికల్ ఆఫీసర్‌ను నియమిస్తామని, అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిని ఎమ్మెల్యే తనిఖీ చేసి, వైద్యసేవలు, వసతులను వైద్యాధికారిణిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 9వ వార్డులో లారీ ఓనర్స్ అసోషియేషన్ భవనం, 10వవార్డులో మహిళా భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, నాయకులు మర్రి నర్సింహారెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, సామ మోహన్ రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజిత రాజు, లారీ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లి చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తా

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు: అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, భవనాలు నిర్మించి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పాటిమట్ల గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి హేమంత్‌కుమార్, సిబ్బంది, స్థానిక నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు అవిశెట్టి అవిలుమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, పేలపూడి సత్యనారాయణ చౌదరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చిరుమర్తి యాదయ్య, నాయకులు గుండా రాములు, గోల్యాల రాంరెడ్డి, కురుమేటి అనుక్, సాయికిరణ్, ఎల్లయ్య, అనిల్ పాల్గొన్నారు.



పాటిమట్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

అడ్డగూడూరు: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం అడ్డగూడురు మండల పరిధిలోని కోటమర్తి, గట్టుసింగారం గ్రామాల్లో రూ.40లక్షలతో చేపట్టనున్న ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కోటమర్తిలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. గట్టుసింగారం గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకుగాను శిలాఫలకాన్ని గోడపై ఏర్పాటు చేయడంతో పంచాయతీ రాజ్ ఏఈపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య, కాంగ్రెస్ నాయకులు ఇటికాల చిరంజీవి, వల్లంభట్ల రవీందర్‌రావు, జోజి, చిప్పలపల్లి బాలు, సోమన్న, కుమార్ పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానం రద్దుకు ఉద్యమించాలి

అడ్డగూడూరు: అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఐదు కోట్ల మంది సంతకాల సేకరణలో భాగంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ ఆధ్వర్యంలో శనివారం అడ్డగూడూరు మండలంలోని గట్టుసింగారం గ్రామంలో సంతకాల సేకరణ నిర్వహించారు. దీనికి మద్దతుగా ఎమ్మెల్యే మందుల సామేల్ సంతకాల సేకరణ ప్రారంభించారు. కార్యక్రమంలో కళ్యాణ్, లోకేష్, వంశీ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ తాండ్ర అమరావతి

గుండాల: మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో తాగు నీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఎంపీపీ తాండ్ర అమరావతి ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం గుండాలలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవిలో పనిచేస్తున్న కూలీలకు కనీస వసతులు ఉండాలన్నారు. సర్వసభ్య సమావేశానికి నివేదిక అందజేయని ఏపీఓను మందలించారు. అంబాల గ్రామానికి భగీరథ నీరు ఎందుకు సక్రమంగా రావడం లేదని ఎంపీటీసీ పొన్నగాని మహేష్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. మూడు ఎకరాల లోపు ఉన్న కొంత మంది రైతులకు రైతుబంధు రావడం లేదని జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గోదావరి జలాల కోసం తవ్విన కాల్వల్లో రెండుసార్లు భూములు కోల్పోయి మీ సేవలో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలు, ధరణి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని తహసీల్దార్ జలకుమారి తెలిపారు. గృహ జ్యోతి, గృహ లక్ష్మి పథకాల కోసం మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశామని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపీడీఓ దేవిక పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుశీల, ఏఓ లావణ్య, ఎంఈఓ శ్రీధర్, ఏఈలు దామోదర్, శశిధర్, పరమేశ్వర్, సీడీపీఓ జ్యోత్స్న, ఏపీఓ ఇమ్మాన్యుయల్, ఏపీఎం అంజయ్య, వెటర్నరీ డాక్టర్ ప్రత్యూష, సీహెచ్‌ఓ భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలు ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు: మోత్కూరు మండల కేంద్రంలో కళాశాల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు ఉమాదేవికి ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధి బృందం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, తాళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి వనం రాజు ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మోత్కూరు మండలానికి చుట్టు పక్కల మండలాల నుంచి రోజూ సుమారు 400 మంది విద్యార్థులు ఇంటర్, డిగ్రీ కళాశాలలకు వచ్చి విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. హాస్టల్ సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యార్థం వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



భువనగిరి: అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణులు, మహిళలు

భువనగిరి: పోషకాహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని బంజారాహిల్స్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు లింగ వివక్ష, రక్తహీనతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, ఆయా జంగమ్మ, గర్భిణులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధించాలి

భూదాన్‌పోచంపల్లి: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సాధికారత సాధించాలని సీడీపీఓ స్వరాజ్యం అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ–1, 2 కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. అనంతరం మహిళా రక్షణకు ఏర్పాటు చేసిన 100, 181, 1098 హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

గుండాల: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సాధికారత సాధ్యమవుతుందని మోత్కూరు ప్రాజెక్టు అధికారి (సీడీపీఓ) జ్యోత్స్న అన్నారు. మహిళా సాధికారికత, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గుండాల మండలంలోని గంగాపురం, మరిపడిగ, గుండాల అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా శిశు వికలాంగుల, వయో వృద్ధుల ఆధ్వర్యంలో తల్లులు, గర్భిణులు, బాలింతలు, మహిళలకు గృహ హింస చట్టం, బాల్య వివాహాలు, పీసీపీఎన్‌డీటీ చట్టం 2012 వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆడ పిల్లలకు జన్మనిచ్చిన మహిళలకు చీరలు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ షమీమ్, నిఖిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆయాకు సన్మానం

గుండాల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రం– 2లో పనిచేస్తున్న ఆయా రాపోలు వెంకటమ్మను సూపర్‌వైజర్ యాకుపాషాబేగం సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ సీడీపీఓ సువర్ణ, అంగన్‌వాడీ టీచర్ మహేశ్వరి, ఆశ వర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

భువనగిరి రూరల్ : జాతీయ ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న రోజు కూలీలకు పే స్లిప్పులు, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. భువనగిరి మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశాన్ని శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి మాట్లాడారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు కళ్లెం లక్ష్మీనర్సింహ, పసునాది లవణ్య, గంటెపాక గౌతమి, పసునాది మనెమ్మ, గాదె మానస, గంటెపాక రాములమ్మ, రాగుల మల్లేష్, కానుగు పరమేష్, పసునాది లక్ష్మి, గణేష్, అయిలయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభించాలి

మోత్కూరు: అన్ని మున్సిపల్ పట్టణాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించి, కూలీలకు ఉపాధి కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరులో నిర్వహించిన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వ్యవసాయ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు సంఘం సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మెతుకు అంజయ్య ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆలేరు అభివృద్ధి

ఆలేరురూరల్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆలేరు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎండీ సలీం అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల ముందు ఎమ్మెల్యే ఇచ్చిన మాట కట్టుబడి ఉన్నారని, రైల్వే అండర్ పాస్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజనీ భాస్కర్, ప్రకాష్, స్వామి, సంతోష్, ఎండీ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ

భువనగిరి రూరల్: మండలంలోని పెంచికల్‌పహాడ్ గ్రామంలో శనివారం సోమనాథేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పాశం శివానంద్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, రూ.20వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు సిలివేరు ఎల్లయ్య, బాల్ద అయిలయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, సిలివేరు యేసు, కొమురెల్లి వెంకట్‌రెడ్డి, అమర్‌నాథ్, భూములు, నర్సింహ, మల్లికార్జున, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ప్రచార రథం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రాచీన ఉమామహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ప్రచార రథాన్ని దేవాలయం కమిటీ అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య(సూర్య) శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు పాలకుర్ల గిరి, సతీష్, సురపల్లి జవహర్, సోమన బోయిన కృష్ణకుమార్, వెంకటేష్, లింగస్వామి, అంజయ్య, ప్రవీణ్ తదితరులున్నారు.

దుద్దిళ్ల శ్రీపాదరావుకు ఘన నివాళి



భువనగిరిటౌన్: శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు



రామన్నపేట: శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ లక్ష్మి

భువనగిరిటౌన్: జిల్లా కేంద్రంలోని వివిధ కార్యాలయాల్లో శనివారం మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతల కిష్టయ్య, భగత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదరావుకు నివాళి

రామన్నపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని శనివారం రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఎంపీఓ అంజిరెడ్డి, ఎంపీఓ వెంకన్న, ఏపీఎం రాంప్రసాద్, సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి, టీఏలు, సీసీలు పాల్గొన్నారు.

మోత్కూరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని శనివారం మోత్కూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డగూడూరు: దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని శనివారం అడ్డగూడురు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపీఓ అనురాధ, మల్లయ్య, ఏపీఓ బాలస్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీఓ రాజ త్రివిక్రమ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు జ్ఞానప్రకాష్‌రెడ్డి, ఏపీఓ శ్రీలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీపాదరావు ఆదర్శనీయం

తుర్కపల్లి: దుద్దిళ్ల శ్రీపాదరావు ఆదర్శనీయుడని ఎంపీపీ భూక్య సుశీల అన్నారు. శనివారం తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వనజ, సూపరింటెండెంట్ ఇంద్రారెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



భువనగిరి రూరల్: దుద్దిళ్ల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

రామన్నపేట: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే అవకాశం కల్పించడంతోపాటు, రూ 500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, ఎండీ జమీరొద్దీన్, జెల్ల వెంకటేశం, రామిని రమేష్, గర్దాసు సురేష్, పెద్దగోని వెంకటేశం, ఆకవరపు మధుబాబు, అయ్యాడపు నర్సిరెడ్డి, దిండిగాల సత్తయ్య, బషీరుద్దొలా, చొల్లేటి పాండురంగాచారి, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్, కూనూరు కృష్ణ, బట్టె సంతోష్, ఆముద లక్ష్మణ్, భూపతి నర్సింహ, రాపోలు ఉపేందర్, మహేష్ పాల్గొన్నారు.



రామన్నపేట: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు